మానిని శతకము

[redacted]

MANINI SATAKAM.

మానినీశతకము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నాంధ్రపండితుండగు,

జానపాటి కామశాస్త్రిచే

రచింపఁబడినది.



(REPRINTED FROM THE TELUGU ZENANA MAGAZINE)

The Brahmo Orphan Asylum Press, Madras.

వెల ౧ అణా [illegible] అణా [illegible]

శ్రీ

మానినీశతకము.

(కృతిపతి.)

॥ శ్రీనిలయున కమలాత్మున
కానతజనరక్షకునకు నంచితభక్తిన్
శ్రీనీతిబోధినిందగఁ
గానుకఁగానిచ్చిముక్తిగాంచఁగఁగోల్తున్॥

—* గ్రంథారంభ సమర్థనము. *—

౨. శకటరేఫమునకుసరియానువర్ణుల। రేఫమనుచువ్రాయలేదు నేనె। యతులఁబ్రాసలందునక్కడనక్కడఁ। బూర్వకవులెవ్రాయఁ బూనినారు॥

3. కయితముఁజెప్పువాఁడనను గర్వముచేఁ దలపెట్టలేదునా। పవుఁదయఁజేసి లోపములు పద్యములన్బరికించి దిద్ది శ్రీ। దయితుఁడొసంగినట్టిమతిదార్ఢ్యము వీనికినింతెయంచులో। సయిపుమహానుభావులను సన్నుతిసేయుదునాత్తనిచ్చలున్॥

౪. కొందఱు ప్రాజ్ఞులౌ జనులుకూడదటంచును నాదుకబ్బముల్। నిందయొనర్చినన్విడువ నిశ్చయమేకడ[illegible]వ్వడైన నా। చందము వారలుందు రదెచాలును వారలుసంతసించిరే। నందఱికింపుగాఁబలుకునాతఁడు లేఁడొకఁడైన భూమిలోన్॥

—* ఈశ్వరస్తుతి. *—

౧. శ్రీమహితాత్మభూమ, యతిచిత్రజగద్రచనాదికార్యద। ఝామితధామ, శాశ్వతసుఖాస్పదముక్తికరప్రసిద్ధది। వ్యామృతనామ, యోగిసనకాది సమాచరితప్రణామ, ని। స్సీమ, దయాబ్ధిబ్రోవుమని చేర్పును బ్రహ్మమునాత్మమానినీ॥

౨. సన్మని సేవితున్బరమసాధులపాలిటికల్పసాలమున్। జిన్మయు నాదిపూరుషుని శ్రీకరునచ్యుతునిత్యునవ్యయున్। దన్మయుతన్మదిన్నిలిపితాపమునెల్లను బాఱఁదోలియా। జన్మకృతార్థమై వెలఁగు జాడఁగనుంగొనుమిట్లుమానినీ॥

3, నర్తకుఁడెన్ని వేషములు నాటకమందు ధరించియాడినన్ । గుర్తెరుఁగంగలేక యనుకోఁడుతనన్మతిలాఁతివానిగాఁ । గర్తగనున్న నీశ్వరుఁడు కానని వానికనేకరీతులన్ । వర్తిలినన్వికారములు వానికిలేవని యెంచుమానినీ॥

౪. ఎంతగనబ్బినన్ గలిమి, యెంతో సహాయము సేయునట్టికం । చంతటిబల్గమున్నఁ, దనకప్పరమేశ్వరునాజ్ఞదప్పనా । వంతయునుండబోదుసుమి, యంతయునాశిలుఁగాననిచ్చలున్ । మంతనమందు నాతనిసిమానకప్రార్థనసేయుమానినీ॥

—* ఆత్మస్వతంత్రము. *—

౫. కానిదికానెకాదు పనికాఁగలదెప్పుడు కాకమానదన్ । చూని, యదృష్టమేగతిగనుండగరాదు ప్రయత్నమేది, వి । జ్ఞానమునిచ్చికావలయుసాధన సంపదనిచ్చి యెందుకున్ ! గానిదిగాఁగ నీశ్వరుఁడు కానకచేయునె తానుమానినీ ॥

౬. ఏపనికైనదైవముని యీశ్వరుఁడిచ్చిన శక్తిలోనదా । లోపముఁజేసెనేని భువిలోపలనాపనిగాదు, గాలిలో । దీపమువెట్టి నీవు హీమదేవుడచూపు మనంగనాతడున్ । గాపుగనుండి దీపమునుగాచునె మల్గకయుండ మానినీ॥

—* ధర్మతత్వము. *—

౭. ధర్మమటన్నద్రవ్యముల దానముచేయుటెకాదుచేతలన్ । ధర్మమనంగగూడదవిధర్మగుణమ్మునుదెల్పునొక్కెడన్ । మర్మముతోడఁగన్పడును మానస వృత్తిఁగనంగరాదుగా । నిర్మలమైన ధర్మమన నీతియెచిత్తమునందు మానినీ॥

౮. శతవిధమంత్రతంత్రములచాతురికన్నను, దీర్ఘయాత్రలం । చితముగఁజేసి దేహముగ్కృశింపఁగఁజేయుటకన్న, కీర్తికై । వ్రతములొనర్చిలేమి ఋణబాధలఁగూడుటకంటె, నాత్మసద్గతిఁగన ధర్మమార్గమునుదప్పకనిల్పుటలెస్సమానినీ॥

౯. తానుభుజించిదీనునకు దానముఁజేసినదేధనమ్మనన్ । దానుభుజింపకర్థులకు దానముచేయుని దిండనమ్మగున్ । దానుమనుష్యభావము

నుదాల్చిన దాని కిదే ఫలమ్ముగాఁ।బూనిపరోపకారములబుద్ధిని జొన్ప టలెస్సమానినీ॥

౧౦. ఆఁకలిగొన్న వాఁడలసి యన్నమునిన్నడుగంగ వానిదా। యాఁకలినీవిగాఁదలఁచి యాదటఁబెట్టుము వానికన్నముల్। బాకముఁ జేయ లేననుచుఁబంపకుశక్తియుండెనేని యీ।లోకముధర్మమన్న పర లోకముబంధువుగా దెసమానినీ॥

—* పతిభక్తి. *—

౧౧. అండజయానసన్మగనికన్న హితుండగువాఁడు లేఁడుభూ। మండలమందుఁగష్టములు మాటికినచ్చినవచ్చుఁగాక తా। రెండవదైవ మంచెదను జేనిదలంచుచు వల్లతోడఁద। ట్టెండెడిరీతినుండవలె నెప్పుడు పాయకవానిమానినీ॥

౧౨. కట్టడితల్లిదండ్రులోకకంటకునింబతిఁజేయనాతఁడుల్। గొ ట్టినదిట్టినన్వీసికి కూడదుపాయఁగవానిముండ్లదా। చెట్టయినన్ లతల్ త ముకుఁజెంగటఁబోషకులల్లుపెట్టుదుర్। గట్టిగ దానినల్లుకొనికన్నులకిం పగుఁగాదెమానినీ॥

౧౩. అసురుసురైబయుల్దిరిగి యాఁకటిపెల్లున భర్తయింటికిన్। వెసఁజనుదేర నాతనికి వేసటదీరుసపర్యలిచ్చి కై వసతమెలంగుచున్ గడుసువాదములాడక నిల్చి సిమ్మటన్।సిసువులముద్దుఁబల్కులను జెప్పుచుఁ జేతికినిమ్ముమానినీ॥

౧౪. నిండినకూర్మిదంపతులునిల్చినసాగును గాపురమ్ము; లే।కుం డినసాగునేయితరులొద్దికలెన్నియొ చెప్పఁబూనినన్। బండిల రెండు చక్రములు బాగుగనుండినబాటుఁగానికా। కుండినబాటునేహాయము లూతగలాగినదానిమానినీ।

౧౫. పురుషునిసన్నిధానమునఁ బొల్పుగనుండుటఁగాదెమా య, తా। విరివిగలోకులందఱికివింతగఁగన్పడిబ్రహ్మకయినను। స్థిర ముగఁగానరానిదయి చిక్కకయుండుటయేర్పకైన, నా। కరణినికాంత యొప్పుతనకాంతుని సన్నిధినుండమానినీ॥

౧౬. మాయలమందులన్నగనినుంతనముల్ దన్నపైకిఁద్రిప్పుకో।

సాఁసుమటంచు నెంచిపతిసౌఖ్యముసున్నగఁజేసివానిదా । యాయువు
ద్రుంగఁజేయుదురు యౌవనకాలములోనె మ్రుక్కడుల్ । దీయనిప
ల్కుఁలఁ గలఁతఁదీర్చుమునీకచెమేలుమానినీ॥

౧౭. ఉన్నతభూధరస్థలుల నుద్భవమైననదుల్ చెలంగుచున్ ।
దిన్నగవచ్చినాధుజలధింజొరుఁగాకలతగ్గునెంచునే । యన్నువలన్నె
యాత్మపతినగ్గువసేయక పుట్టినింటిసం । పన్నతయెంతయుండినను భర్త
ను జేరుట పాడిమానినీ॥

౧౮. వేకువనిద్రమేల్కనుము వేగిరమింటిపనెల్లఁ దీర్పుమా।
పో కగనీకుమైలఁబరిశుద్ధిగనుంచుము పాత్రలన్నికం । జీకటిబోకమున్నె
పతినిద్దురమెల్లగదెల్పి పొద్దుపో। నీకచవుల్ జనింపమదికింపగుపాకము
సేయుమానినీ॥

౧౯. తొయ్యలికెయ్యెడన్ బ్రియునితోసరిగారవమబ్బఁగాని
నే। తెయ్యదిలేదుగాన మగఁడేదశనుండిన నట్టులుండుమీ। నెయ్యము
తోడనుండుటదినేర్పుసుమీ భువినెంచిచూడఁగా । నయ్యకువిద్యయెం
తొతగ నమ్మకుగ్గారవమంతె మానినీ॥

౨౦. పెనిమిటిపేదవాఁడనుచుఁబెండ్లము తామని సేవగించినన్।
దనసతిభాగ్యహీనయనితప్పక యాతఁడుసాటు వాడలన్। బెనుఁగుచు
నిట్టులేతుదకుఁబేరును పెంపును లేక చింతలన్ । మునుకుచునుండుఁబి
అవ్వగును మోసము జెందితమంతమానినీ॥

౨౧. పెనిమిటిచేయుమన్న పనిపెండ్లము సేసెదనంచుముందు
గా । వినయముతోడ నొప్పుకొని వెన్కనుదానిగుఱించికీడుమే। ళ్ళను
దెలియంగఁజేసిపతిలంపటమానిచ్చి, యింటగుట్టుగాఁ । బనుఁలనుదిద్దు
కోవలె, సెబాసనిలోకముమెచ్చమానినీ॥

౨౨. అనుజులునన్నలుంజెలులునాప్తులుదల్లియుఁదండ్రియున్న
వీ । రిని మదినమ్మినీమగనిద్రిమ్మరివై విడనాడఁగూడదా । పనిపరలోక
ముఁజెఱుచుఁబాడగునై హికసౌఖ్యమందుచే। తనిగుడదాత్మసంతతియుఁ
దథ్యముదీని నెఱుంగుమానినీ॥

౨౩. పొంకముగాను నెన్నుదుటఁ బుట్టెడుపాపటలోనపందు

ముగ । గుంకుమవెట్టినఁజా బసపుకొల్లగ బూసినభర్తపైనిరా। తంకవు భక్తిలేక యెగతాళినిజేయుదురెల్లవారునీ । వంకనెజూచిమూఁతిపలు వంకలుదిప్పుచు షెన్కు-మానినీ॥

౨౪. పతిపరలోకముంజనఁగ భామినిదుస్థితికోర్వలేకతా। మృతికయిసాహసించినను మేలుఘటిల్లునె యాత్మహత్యయే । గతియఁగు గానియోర్చుకొని కష్టములన్బడియుంటగొప్పజీ । వితముతోఁ ఱఁగు టెంత నొకవ్రేల్మిడిలోనిదిగాదెమానినీ॥

—* శిశుపోషణ. *—

౨౫. మందిరమందమొందఁబడిమందిసుతుల్సుతలుండిరేనియా। చందముఁజూడ డెందమునఁజందనగంధికిమేరలేనియా । నందముపుట్టు గానయొకనాడును సందడికోర్వజాలనే। నిందటినెట్లు పెస్తునని యీ డిగిలంబడఁబోకుమానినీ॥

౨౬. ఆడుదిబుట్టెవంశమున కంకురమాయిదియేలనంచుఁగా। పాడకఁయుండగాఁ దగదుపాపము, వారినిఁబెంచకుండినఁ । బాడగు గాని లోకమిఁకఁబాగగునేభువినాడుఁగానుపే । కూడదుకూడదన్న నొనఁగూడదగు పుత్రులుగూడ మానినీ॥

౨౭. వయసుననున్నదంపతులువారనిప్రేముడిగూడియుండివే । రయిముదిమిఁ జరింపమికిన్బ్రభవుండొగిసంతురూపునఁ । దయముడి గూర్చినా డుభయతత్వములందలిప్రేమవల్లులఁ । నయమునబెంచుపిల్ల లనునాగరికత్వముతోడమానినీ॥

౨౮. ఎడ్డెతనమ్ముఁబోవిడిచి యేదుము పిల్లల మోదకొప్పదుఁ। గొడ్డును బాదిన ట్లుసురుగొట్టును నీకలశౌర్యమంతయుఁ। బిడ్డలమీదఁ జూపకుము భీతినిగుంపదురోపలేక యీ। చెడ్డతనమ్ముమాను వగఁజెం దకయుండెదుగాకమానినీ॥

౨౯. ఆలుమగండు పాపలకు నాపదవచ్చినవేళయిల్లు గ। గ్గోలుగనేడువం దగదు కూరిమియెంతగనున్నధైర్యముఁ। దూలగరాదు దూలిననుదోచదు బుద్ధికుపాయమేమియుఁ । దాలిమిజెంది కష్టముల దప్పుకొనన్వలెగాకమానినీ॥

30. చిన్నతనానఁ బిల్లలకుఁ జేతికిఁ గజ్జలనిచ్చి ముద్దుకై । నన్నొకసారి కొట్టనిటు నాదగు బంగరు కొండయమ్మర। మ్మన్నను వారు పెద్దలయి యట్టి తలంపుల చేతఁ జేతనే । మున్నను జంపసిద్ధమ్ముగ నుండెద రెందఱైన మానినీ॥

3౧ పసితనమందుఁ దప్పులను బాపలు చేయఁగ జూచి ముష్టుచే। ముసిముసినవ్వులన్ నగుచు ముందలి బాధ లెఱుంగకుండిరన్ । దోసఁగుల కాటపట్టగుచు దుఃఖసముద్రము నీదలేక తా । విసుఁగుచునుండు జీవితము వ్రేగయి దోచును నీకు మానినీ॥

3౨. బొమ్మల పెండ్లి మాదిరిగఁ బుత్రులకున్ బసినాడె పెండ్లి నా । కెమ్ముని భర్త గోజుచును నేర్పులు నేరని పిన్నకన్నెలన్ । దెమ్మని వారి గొంతుకురిఁ దేకువతో నిడి వియ్యమందిరన్ । బిమ్మట వచ్చు నాపదలు బిడ్డలకే గద జూడ మానినీ॥

33. కన్నులు విడనట్టి పసికన్నెల గొంతులఁ గోసి పెండ్లియం। చున్న ధనంబు లొక్కపరి యూడిచి బంధుజనంబుతోడ ప । ప్పన్నము మెక్కి తుట్టతుదకప్పుల సాలయి కన్యసౌఖ్యమున్ । సున్నగ జేసి మా కడుపుఁ జుమ్ముల నెట్లు భరింతొ 9 మానినీ॥

3౪. బిడ్డలఁ గన్న తల్లి నని భీతిఁ దొలంగి చరించితేని నీ । చెడ్డదనంబె బిడ్డలకుఁ జిత్తమునందలవాటుగాదె యే । యడ్డము లేక తల్లులగు నావులు చేలను మేయ దూడలున్ । గడ్డికి మాత్రమైచను నెగట్లను మేయఁగ నిల్చి మానినీ॥

3౫. ఈదులుగట్టి పిల్లల సమీపమునన్ గనఁ బెద్దభూతముల్ । మాఁదిరిగాగ గూడి పలు మూఁకలు పిశాచములంచుఁ బల్కినన్। జీదరనొంది చిత్తమున జేవదొలంగి భయానబొత్తిగా । వేదురునొంది బిడ్డలట వేదన గ్రుంగెదరెంతొ మానినీ॥

—* విద్యాలాభము. *—

3౬. విద్య వివేకసాధనము విద్యయె చక్కఁదనమ్ము కాంతకున్ । విద్య సుభూషణమ్ము వెయివేల విధమ్ముల జూడ నీడుగా। విద్యకు లేదు వేఱొకటి విద్య హరింపగరాని సొత్తునా । పద్యము పూర్తికై యిటులఁ బల్కుట

గాదు నిజమ్ము మానినీ॥

౩౭. గద్యలుపద్యముల్ చదివి కావ్యరసామృతమానివాని లో। జోద్యములన్నిటింగలయఁజూచి హితార్థములైన సంగతుల్ । హృద్యముగా గ్రహించుకొని యింతిసుఖంపడు నిందునందుస । ద్విద్యము లెల్ల నేరువఁగవచ్చును విద్యలభింపమానినీ॥

౩౮. విల్చినవస్తుజాలములు, వెచ్చము వెట్టిన విత్త మింటిలో । నిల్చినసొమ్ము, జేబదులు నెచ్చెలులుంగయికొన్న రొక్కముల్ । గొల్చినవారిజీతములకున్వ్యయమైనధనమ్ము వ్రాసి పద్దుల్చదువంగ నేర్చినను దోసమెనాయమ కానిమానినీ॥

౩౯. తెలియక మూఢురాండ్రు యువతీజన మెన్నడు విద్య నేర్చినీ। కలియుగమందు వట్టిపలుఁగాకులుపుట్టిరి దేముపాపమో । వలదనిరట్టడుప్పుఅప వారికిఁ జంకుచు విద్యమానితే । నెలుకలకోర్వలేక తనయింటికిఁ జిచ్చిడుకొంటమానినీ॥

౪౦. శ్రమపడలేక విద్యకయి చానలుకొందరుసానక్రిందిదీ । పముగ తినుండుగాని పెఱవారికి నెంతయుగానవచ్చునే । తమకిఁక విద్యయేలనని తప్పగ నెంతురుగాని యాత్మలోఁ । దమమును బాపఁగన్ జదువుదక్క మఱెద్దియు లేదుమానినీ॥

౪౧. సకలకళాకలాపనిధి శారదయాఁడుదిగా దైయైననా। పెకుఁబ్రణమిల్ల రేచదువు పెద్దలుపిన్నలుభక్తితోడఁ, । బుస్తకములు వ్రాయుచోఁ దొలుతసన్నుతిఁ జేయరె వాకులియ్యగా । సుకవులు, గానకాంతలకుఁ జొక్కపు విద్దయె ముద్దుమానినీ॥

౪౨. హస్తలపత్రికన్గనవచ్చును, నీతికథాప్రబంధముల్ । పూర్తిగజూచియర్థములబుద్ధినిఁ జొన్పగవచ్చు, నిత్యన । ద్వర్తనమందుఁ జిత్తమలవాటయియుండగవచ్చు, విద్యచేఁ । గీర్తి గడయవచ్చుగాని యపకీర్తిభయమ్మది లేదుమానినీ॥

౪౩. చదివినకొద్ది చిత్తమున సౌఖ్యము హెచ్చును ముందు ముందుమే । లోదవుచు ధర్మసూక్ష్మముల నొప్పుగగన్గొనవచ్చురచ్చలన్। ముదుసలులైన కాలమున ముఖ్యపువిద్యయె ప్రొద్దుపోకకై । యిదివనకే

లదీనిగొడవేలని యేమరబోకుమానినీ॥

౨౨. తీరికయైనవేళ చిఱుతిండ్లను బొ్రద్దునఁబుచ్చబోకువే । సా-
రకసత్ప్రబంధనయ సారిమునాత్మకొలందిగ్రోలు ; సం । సారపయోధి
దాటుడువిచారణసేయుము, తుచ్ఛమైనశా । రీరపుభోగమందు బహు
ప్రీతిగనుండకు భ్రాంతిమానినీ॥

౨౩. చెలువుగనీతిపద్ధతులఁ జేకొనకఠురవాచకమ్ముపం । తుల
కడనేర్చియుంచుకయుఁ దూరుపుపద్మరలేక నిక్కుచుఁ। గులికిననేమిలా
భమగుఁ? గోరికతోడుత చేకొద్దియి। ల్లలుకఁగఁబండుగానె మఱియం
తటనేమియులేక? మానినీ॥

—* దుర్జన త్యాగము. *—

౨౬. మూలలనుండువారలను ముంగిలులంబడఁజేయ లేనిక।
య్యాలకుఁ గాలు దువ్వుచు భయమ్మొక యించుకి లేకపెద్దద।య్యాలను
నుబోలి యూరననయమ్మునుద్రిమ్మరుచుంద్రుతామగ । య్యాళులు, వా
రిజోలికెపుడైనను బోవఁగరాదుమానినీ॥

౨౭. చెనఁటులగుంపులోపలను జేరకు నీవును జెడ్డదానవౌ। ద
నిమదినెంత్రు కాకులకు నాశ్రయమైననగాగ్రభాగమే । యునికిగనున్న
కోయిలయు నొందునుగా భువిఁగాక సామ్యముల్ । చనకటు లోకనిం
దలకుజంకుచునుండుటబాగుమానినీ॥

౨౮. కడవెడుపాలలోఁబడినగల్లొకబొట్టుపవిత్రమౌనె ? యూ।
కడవనుబాలనుంజెఱుపుగాకటులొక్కతయేదురాత్ముఁరా । లడుగి డెనే
నిఁజంకకకులాంగనలున్న ప్రదేశమందుఁదాఁ । జెడినదిగాకవారలకుఁజే
టొనరించునుగాదెమానినీ॥

—* అత్తగోడండ్రు. *—

౨౯. ఇలువిడనాడిపోయి పొరుగిండ్లకునత్తనుగూర్చి నేరము
ల్ । కలిగినవైనఁగోడలొగిఁగంటికిఁబంటెడు నీళ్ళుగాగఁదా । వలవల
నేడ్చుచుంబలుకవద్దు మఱింతగనత్తగారులోఁ । జలమువహించిమీఁద
నగచాట్లొనరించునుదానమానినీ॥

౩౦. చిఱుతుకదానవైజనని చెంగటనిచ్చ కొలందిపోలుపొం ।

చెఱుఁగనియట్టియత్తకడనేమఱియుండఁగఁగూడదుండినన్ । బరువుగ దోఁచియామెకటఁ బుట్టెడుబుద్ధులుపుట్టియారడిన్ । బఱపిభరింపరాని పలు బాములఁబెట్టునునిన్ను మానినీ॥

౫౧. ఊరకలేనిపోని చెడునూహలఁజిత్తమునందుఁజేర్చి ని । ష్కారణవైరమూని మదిగాసిలఁ జేయుచునత్తమామలన్ । వేరిమికై పెనంగుటది వెట్టియగాని విశేషలాభమా । పోరుననష్టమె యెపుడు పొందిక లాభముగాదె మానినీ॥

౫౨, నుడువకుమత్తచెడ్డదని నోచిననోమను కొందుగాక కారడవులఁగాలముంగడిపి యయ్యసురేంద్రుని చేతఁజిక్కి పెక్కిడుములనొంది భూమిసుతయింతకుమూలము కైకయత్తయే । ర్పడెనని దూరెనే? తనదు వ్రాఁతని యెంచెనుగాక మానినీ॥

౫౩. కడుపునఁగన్నబిడ్డవలెఁ గాంచుముకోడలిఁ గూర్మితోడ నేఁ । గడచినదాననంచు గడఁగాండ్లను బెట్టకు మామెకంటను । త్తిడుకొని కాచు రేయిబగ లెంతటి యాపదవచ్చెనేని, నీ । వడిజెడిఁ లేవ లేనితఱి వంతల జెందఁగనీక మానినీ॥

౫౪. అత్తనుదూలనాడిన లతాంగియు భర్తనుదిట్టినట్టి పు । త్త్రియుఁ బోవుపాపమునఁబోదును ముచ్చిలుదాననేనికిం । చిత్తునెఱుంగనంచు సభఁజెప్పెనరుంధతియొట్టువెట్టినీ । యత్తను, భర్త, దూఱకు యథార్థముసుమ్మిదినమ్ముమానినీ॥

౫౫. ఎక్కుడుమచ్చరించి నినునిక్కటులం బడజేసి యత్తగా । రుక్కిరిబిక్కిరిం బఱుప నోపఁగలేనని వీధికెక్కి నీ । కక్కసమెల్లఁ జూపిన డిఁ గంకకుముత్తమరాలవైతివే । స్రుక్కినపేనుకై వడిని గోడటికస్సున నుండుమానినీ॥

౫౬. అడఁగిమడంగి యత్తకడనాఁకులలోపలిపిండెరీతిగా । గడుసుఁదనమ్ముమానిపలుగాకుల పోకలబోకముద్దుగా । నడచిననాడు బిడ్డలటనచ్చికమన్ననచేసిమైత్రితో । నుడుగకనిన్నుఁజుట్టుకొనియుండురువందదె [illegible] మానినీ॥

—* ఆరోగ్యము. *—

౫౭. పూవులతీవెలం దరుల(బోషణ సేయుము దొడ్డిలోపలన్। దావులునిండియుండును సదా నయనంబుల కింపువో చెడిన్। దేవునిపూజ కేర్పడును దివ్యతరమ్మగు పూలు వాంఛతో। జీవులమాడ్కి నెల్లపుడు సేమముతోడుత(బెంచుమానినీ॥

౫౮. హృదయమునందు మార్దవము హెచ్చును జెట్లకు దోహదమ్ములన్। బదిలముతోడ(జేసి పసిబాలుర భంగిని రేపుమాపులన్। గుదురుగ నీరు(బోసి తుదికొమ్మలకల్లులు వెట్టి తీవెలన్। మృదువుగ బెంచు మీ పుడమి మీ(దను బారులు దీర్చి మానినీ॥

౫౯. చవిగల తిండియే తినక సన్నగ(జిక్కి దినక్రమమ్ముగా(దెవులు జనించె దయ్యములో దేవతలో పగవారో నాయెడన్। దవిలి ప్రయోగతంత్రములు తప్పక చేసిరటంచు సోదికై। తివురుచు(బోకు మీ తెలివి తెచ్చుకొ నెమ్మదినొందు మానినీ॥

౬౦. కాయము వంచి యింటిపనికై శ్రమ సేయుట తప్పుగాదు, వా। లాయముతోడ(జేయ(బనిలాఘవమై తన దేహసౌఖ్యమున్। జేయును, బిమ్మట న్నిదుర జెంద(గవచ్చును రాత్రులెల్లబల్। హాయిగ, నుండు రోగపరిహారము, భారముకాదు మానినీ॥

౬౧. వలువలు మాయనీకు; చెలువమ్ము దొలంగగనీకు మేనియం। దలవడనీకు సోమరులయాగడపుంపనిపాట లెంతయున్। దల(పునబుట్టనీకు చెడుదారుల కీడ్చు తలంపులెయ్యెడన్,। బిలిచిన(బోకు మీ తులువ(బేలతనంబున నమ్మి మానినీ॥

౬౨. పగలిటి నిద్రచేత బహుభంగము రోగము చిత్తమాంద్యమా। దిగులుగ నుండు మానసము, తిన్నగ రాతిరి కన్నుమల్గదో। నగు(బనులంటికిందదుపునందలి సత్తువయించుకైన లే। కగుపడు దమ్మగాన పగలంతగ నిద్దుర(బోకుమానినీ॥

౬౩. మలినపు(బట్టువస్త్రములె మాటికిమాటికి(గట్టి యెప్పుడున్। జలముల ముంచ కెంతయును జాగ్రతతో(బదివత్సరంబులున్।

నిలుకడతోడనుంచి యదినేటగుశుద్ధియటంచు చెప్పెదర్ । వలువలు మాయగా మడియవశ్యముమాయదదెట్లుమానినీ॥

౧౪. వేకటివై ప్రయాణములవేడ్కల నొందకు మందుచేతను। ర్వ్యాకులమానుగర్భమునకాపదవచ్చును దేహశక్తియేలేక । వడంకు నంగములులీలగసద్మవనిస్థలంబులన్ । రాకలఁపోకలన్ మనమురంజిల నుండుటమేలుమానినీ॥

—* వివిధాంశములు. *—

౧౫. సిరిగలకాపురంబెటుల జేసినఁ జేయఁగవచ్చుబీదకా । పురము వహించి యోర్చితనపుత్రులు భర్తయు సంతసింప, సం।సరణము సేయఁగావలదె సత్యపుఁదోవదొలంగకుండఁగా । వరసతులైనవారికిది వాసియెగాదెకరంబుమానినీ॥

౧౬. కలిమియు లేమియొక్కటిగఁ గాంచుమతృప్తిని జెందినిత్యమున్ । సులభముసుమ్మి యిట్టిపనిచూడఁగ నాశయె లేనికూటికాఁ। కలియును లేదటన్న చిరకాలపు సామెతనీధరిత్రిలో । పలనువచింపఁగా వినవెప్రౌఢిగమానవులెల్లమానినీ॥

౧౭. తోడవులకాసమాను సరిదాంతులలోఁగడు బేదరాలనం। చుదుకకువారిగాంచి మదినోర్వమిచేఁగలహింపబోకునీ । నడవడిమంచిదేనియదెనాడెపు సొమ్ము; నిజమ్మునమ్ముదుం। దుడుకులమానినీమగనితో సుఖముండుము పేర్మిమానినీ॥

౧౮. ఎరువుగఁదెచ్చి సొమ్మునిలువెల్లధరించిననేమిభాగ్యమా । విఱిగినఁబోయినంబిదప వేయిమడుంగులనిచ్చుకోవలెన్ । దొరికిననెంత యంద్రదియె దొడ్డదియందురుపోయెనేనినీ । పరువునుజూడకెంత యునబల్కుదురమ్మలు హెచ్చిమానినీ॥

౧౯. కాసులదండ కంటె చిరుగజ్జెలపట్టెడ బావిలీజతల్ । పూసలపేరు లిట్టి పలుభూషణముల్ ధరియించితీర్థమున్ । బూసినతంగెడుంబలెను బోకుముబూడిదెబూసి శుష్కస । న్యాసినిఁ జేసితస్కరులు యాతనబెట్టుదురమ్మమానినీ॥

౨౦. గేహములోని వస్తువులగింజలనమ్మి పతిన్మొఱంగిబల్। సాహ

సవతి త్రిరోక్కమగ సాలిదు కాణముఁ జేర్చి సొమ్ము కై । మోహితురాలవై పసిఁడిమూసలలోఁ గఱగంగనిచ్చినన్ । లోహముక త్రిగాఁజిటుక లోన హరించునువాఁడు మానినీ॥

౨౧. పడఁగలపాట్లుభర్తపడి పాఁడియుఁబంటయునింటిలోపలన్ । విడువక యుండ జేయనవి విక్రయపెట్టుచుఁ గాంత చాటుగా । విడిముడి సేకరించినను వెఱ్ఱితనంబది యేమిలాభమౌఁ । జెడుఁగగుఁ గాపురమ్మునకు సేమముగాదది యెందు మానినీ॥

౨౨. అడిమిడియిల్లుదోఁచి తెగనమ్మకు వస్తువులాచముట్టుగాఁ । బుడికొనియున్న కాపురము పోడిమియే చెడిపోవునంతటన్ । దిడియుచు భూమినెల్లయెడఁ దిండికి లేక కుటుంబమంతయున్ । విడియును ప్రాణమానములు వీడును దేహమునుండి మానినీ॥

౨౩. మూఁతులు నాకి కొంచొగి నిమూఁకలు మూఁకలుగూడి వింతగా । నూతులయొద్దఁ జేరి తమనోటికొలందిని లాఁతివారిపై । రోఁతలు చెప్పికొందురది రోఁతసుమీ విని రేనివారలున్ । జాతర జాతరౌను తుదిఁ జౌకదనంబు ఘటించు మానినీ॥

౨౪. కానరులోకులెల్లనయగారవుఁ బల్కులలోని యర్థమున్ । నేనె యెఱుంగుదున్ బహుగనేర్తును మోసము సేయుమాటలన్ । నేనె అజాణనంచుమదిని వైరపాటొలయజ్ఞనంబులన్ । మానుపవడంగఁజేసి మానమొనర్పగరాదు మానినీ॥

౨౫. కలిగినదానననుచుఁ గడుగర్వముతో డుతసుండఁ రాదుసీ । చెలిమిని గోర రెవ్వరును జిన్నదనంబగునంచు బంధువుల్ । దలఁకుచునంతటంతటనె తారుదొలంగెదరప్పువారలన్ । మెలకువతోడనే సరిగ మేకొనియుండుట యొప్పు మానినీ॥

౨౬. పలుకులలోన నెప్పుడును బొటిలసిడుమసత్యమెంతయున్ । గుణముయశస్సువిత్తమును గొల్లడసేక మెలంగుమయ్యెడన్ । దలపకు మృదోషములఁ దల్పుము దేవుని నామమెప్పుడున్ । గొలలు దొలంగుచు స్త్రీయగుఁ గోరికలెల్ల నుదీరు మానినీ॥

౨౭. మనసొకదారినుండగను మాటలు వేఱొకత్రోవఁ బల్కగన్ ।

బనులోకచాయజేయఁగను బాడిగ నెంచరుగా పతివ్రతల్ । చెనఁటు లుకొందఱీవివిధపుఁజేత ఘనంబని మెచ్చుకొందుర । ర్వనితలవాడలంది రుగవద్దుసుమీ యెప్పుడైనమానినీ॥

౭౮. పరులకునెల్లఁజక్కటులు బాగుగదిద్దగ నేర్చియేమి ? తాఁ। దొరఁకొని మేలిచెయ్యులను దోచినభంగిని జేయకుండినన్ । వరుసనె ఱుంగలేని గొరువంకలువల్కు వెపంజరంబునన్ । గొఱఁతయె కాని వానికదికొంతైనన్ఫలమా నెమానినీ॥

౭౯. తనసుగుణంబు మెచ్చుకొని తానెదనుబ్బుటనీతిగాదున। జ్జనులగువారు గాంచి మది సంతసిలన్గదనీతి, యెట్లులు। న్ననుముకురంబునన్ నొసటినామముగన్పడుగాక యేరికిన్ । గననగు నేతమంతట నె గాదిగజూచిన సౌరుమానినీ॥

౮౦. సునిశితమైనబుద్ధిఁగొని చూడవలెన్ దనలోని తప్పులన్। దనవగులోపముల్ మఱచి తానొకతీర్పరియైనఁజెల్లనే । రనిపని, యింటగెల్పిగదరచ్చను గెల్చుటయన్నసామెతన్ । వినవెసతీమణుల్ భువిని వేముఱు చెప్పుకొనంగమానినీ॥

౮౧. పకపకనవ్వరాదమితభాషిణివై యలివేణియేరితో । వెకిలితనంపుఁగోడిగము వియ్యపురాండ్రకునైనఁగూడదా । క్కొకతఱివారిడెందములకుమ్మలికమ్ముగఁదోచెనేనిఁగ । ల్తకుఁబనిగానిసుంతయునలాభము నవ్వులచేతమానినీ॥

౮౨. తిట్టకుమమ్మ సేవకులఁదిప్పలు వెట్టకుమాటిమాటికిన్ । రట్టులపాలు చేయకిఁకరారొరులైనభయానబెట్టుగాఁ । బట్టుకరమ్ము వారలనుబాపితివేని పరాభవమ్మునన్ । బొట్టనవేగ్రిలిసున్నమునబోరగిలంబడునంద్రుమానినీ॥

౮౩. పూజ్యులువచ్చిరేని తనపుణ్యులతల్ ఫలియింపదివ్యసా । మ్రాజ్యమువచ్చెనంచొగిని రాజసమేదిమగండుమెచ్చగా । భోజ్యముపైనవస్తువులఁబొల్పుగసిద్ధముచేసి పాపభైషజమటంచువారికడ్యఁ జక్కగఁదత్వమెఱుంగుమానినీ॥

౮౪. నూఱులుదూఱినన్ బదులునోరుమెదల్పక యుండఁగావ

లెౕ। వీటిడిపై యెదిర్చి నడివీథులలోవల నంగలార్చుచుఀ। జోరఁగరాదు డెందమునపొల్పుగ శాంతివహించిగుట్టుగా। జేరుమునీదుమందిరము చిందులు ద్రొక్కకుమట్టిమానినీ॥

౧౫. కినుకమనమ్మునఀ దగులఁగీడునుమేలునెఱుంగ లేరుగా। దనకహితుల్ వచించు పరమార్థముముఖ్యముగావినఀవలెౕ। మనకొరులూది చెప్పగల మాటలు లేవని యెంచిమంటిదై।నను తనయొద్దుగెల్చున సునవ్వులమాటకుఁగాకుమానినీ॥

౧౬. కోపమునున్నఁజేయు తెగగోయుములోభము నీసుహాళ్ళిగాఁ। బాపుము మోహముందొలఁచు బారగఁజేయుముమత్సరమ్ము చింతాపరితాపమార్పు మెద దగ్ధముసేయుముగర్వమాత్మలో। నూ్రిపడగించుకామమును నూరయినంజెడుగాకమానినీ॥

౧౭. గంఁడ్రతనంబుచే సవతిఁగాసిలఁజేయకు మీసుచేతనే। రాండ్రనుబోరఁబోకు కనులారగఁగాంచుమువారి నీదుకో। డండ్రనులేనిపోనిజగడాలొనరించి సహింపరానిదా.। తీంఁడ్రనుసూపకమ్మగడిదేరినదాననటంచుమానినీ॥

౧౮. అదవగనొండ్లయిండ్లకడ నక్క[illegible]అకై గొనివచ్చునస్తువుల్। పదిలముగోడవాడుకొని పల్కుటుత్రిప్పక[illegible]కొయ్యనఀ। ముదముజనింపనిచ్చుటది ముద్దుగనుండునుమీఁదవారలే। యెదురుగవచ్చికావలయునేనిపదార్థములిత్తు్రిమానినీ॥

౧౯. పోయగమెంతయున్న నదిచూడరుపెద్దలు నీతియుండినఀ।ధీయుతురాలుసాధ్వి, కులదీపకురాలు బళీ! పరాత్పరుండాయువునిచ్చికావలసినంతటిసంపదనిచ్చిహాయిగా। నీయమ్రోచుగాకనినుతింతురుదేవునిగూర్చిమానినీ॥

౨౦. ఎందరొనన్ను మెచ్చుకొనిరేపనికేనియునుప్పులేకము।వ్వందుముత్రాగుదానననిప్రౌఢిగజెప్పికొనంగనమ్మరా। చందమువిన్నవారది యసత్యముగాఁగనుపింపదంభమం। చందురుతన్నుఁదానుఁగొనియాడుటయుక్తముగాదుమానినీ॥

౨౧. చెఱువుననీరమెంతగనుజేరిననీరముమీఁదతామరా। కు

రువుగఁదేశిలియుండునటులుండును సంపదలెన్నివచ్చినన్ । దటుగక యాశ, గానదిదగ్ధముసేయుముతృప్తిజెంది పేదటికముబోవునంతటను ధన్యతనొందగవచ్చు మానినీ॥

క-౨. నికటపునీతిమార్గమున నిల్చినయొందటినైననోర్తుతాఁ । జక్కనిశక్తిమైనడుపసాగును భారములేక వెంటనే । నెక్కొనియున్నదారిపయినిల్చినబాడ్లనులాగికొంచునే। వ్రక్కకుదొల్గఁబోకపొగబండి వడింజనదోటుమానినీ॥

క-౩. వెకసమైనపల్కులను వేశ్యలకై వడిఁబల్కరాదునేఁ । జక్కనిదాననంచునెకసక్కెములాడకుఁ దోడివారలన్। మిక్కిలిభాగ్యముండిననుమిట్టిపడందగదెచ్చిబీదపై । నక్కటికమ్ముదాల్పుమదియగ్గతయొందునునీకుమానినీ॥

క-౪. కన్నులకమ్మతమ్ముగనుగన్పడు యౌవనమందునందముల్ । సున్నగనుండుగానిపొడసూపునెవార్ధకమందునెట్లనన్ । బున్నమనాడుచంద్రునకుఁబూర్ణకళల్విలసిల్లుగానియా । వన్నెయమాసనాటికొకయింతయునంగలదోటుమానినీ॥

క-౫. చిడిముడిఁ[illegible]పురము చిందరవందరచేసికన్బొమల్ । ముడివడఁజంకబిడ్డలను మొత్తుచునత్తనునోటికొద్దితా। విడివడితిట్టసాగిననువిస్మయమందుచు ముక్కుమీఁదవ్రే । లిడుకొనిచెప్పికొందురియెదిక్కడియాఁడుదియంచుమానినీ॥

క-౬. వల్లభుడింటలేని తఱివన్నెలచీరెలుగట్టిపూలుధ । మ్మిల్లమునందుఁగూర్చుగొని మెల్లగవచ్చిబజారువాకిటన్ । జల్లనిగాలికై తిరుగసాగిన నల్లరిదానవంచునీయుల్లముగానలేక చెడునూహలుసేయుదురట్టిమానినీ॥

క-౭. పుట్టినయింటికిన్ బిదపఁబోవునయింటికిమంచిపేరురాఁ । గట్టిగబూనిచిత్తమునగష్టమనాకమెలంగితేనదోఁబుట్టినవారు । చుట్టములుబొంగుచునుండెదరట్లుకానిచోఁ । బుట్టమబుట్టుపామువలెఁబుట్టినగిట్టిననేమిమానినీ॥

౯౮. చేయకునింద్యమైనపని చెప్పకుకొండెము లాఁతివారి పైఁ । ద్రోయకునీదుతప్పులను దూలఁగనాడకుమెట్టివారలన్ । రోయుచునిన్నువారు పలురోఁతలువెట్టుదురెల్లకాలమున్ । లోయనుమాయ శక్యమగులోకము మాయఁదలంచెమానినీ॥

౯౯. వీడెముపుక్కిటన్మెదపివింతగవాతెరఁజూచికొంచు వ్రే । లాడఁగజేసిపెన్నెఱల నచ్చెరువందఁగజూచువారుపూ । బోఁడులువీధులందిరుగఁబోవుట హీనముహానిమీదటన్ । మూఁడునుగాననిందలను మోయకుమందముగాదుమానినీ॥

౧౦౦. స్వాదయినన్మఱింతజవసత్వములిచ్చినజ్ఞానమెచ్చినన్ । మీదటఁదిన్నగానడువనేరదుమత్తిలిబుద్ధి, మద్యమాం । సాదులముట్టబోకు, వృధహాస్తిమదించినకొద్దిపిచ్చిదై । యేదియుఁగానకట్టెపరుగెత్తును దోవనుదప్పిమానినీ

౧౦౧. ఈశితమైచెలంగు పదునెన్మిదినూఱుల తొంబదింటిపై । నాఱవయేటహూణశకమందున స్త్రీజననీతిబోధినిన్ । వారకపుణ్యభూ విజయవాటికనుండెడికామశాస్త్రియ । న్వాటుఁడొనర్చె స్త్రీలుపడు పాట్లనుజూడఁగలేకమానినీ॥

మానినీశతకము - సంపూర్ణము.